

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


సోమవారం 9 డిసెంబరు 2024


## డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులకు సన్మానించిన ఎమ్మెల్యే...






మిగతా 8లో


## రోడ్డు ప్రమాదంలో యువకులైన ఇద్దరి కానిస్టేబుల్ కోల్పోవడం

### డిపార్ట్మెంట్ కు తీరని లోటు : సిపి అనురాధ







మిగతా 4లో


## నల్లవాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల

### ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి






మిగతా 4లో


## పేటలో మారుమోగిన అయ్యప్ప శరణు ఘోష




మిగతా 5లో


## మంత్రి జన్మదిన సందర్భంగా థ్రెడ్ ఆర్ట వేసిన విద్యార్థికి జహంగీర్ ను అభినందించిన : మంత్రి దామోదర రాజనర్సింహా




మిగతా 5లో


## జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో

### విజయుఃం సాధించిన వారికి సన్మానించిన ఎమ్మెల్యే




మిగతా 5లో

## కబ్జా జరిగిన కన్నెత్తి చూడని మున్సిపల్ ,టౌన్ ప్లానింగ్ యంత్రాంగం

**- జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి**
**- కమిషనర్ ,టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ఆగ్రహం**

జిన్నారం మేజర్ న్యూస్,:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కబ్జాలకు పాల్పడుతున్న చర్యలు తీసుకోవడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించడంపై జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 81 , 84 లలో ఎమ్మెస్ ఈ బిజ్ పరిశ్రమ



యజమాన్యం దర్జాగా పారిశ్రామిక వాడలోని రోడ్డును సైతం కబ్జా చేసిన వ్యవహారంపై నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనానికి అధికారులు



స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ మేరకు అధికారుల నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్ సదరు పరిశ్రమపై చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. విలువైన స్థలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కబ్జాలకు గురవుతున్న స్థలాలను వెలుగులోకి తీసుకువచ్చిన అటువైపుగా అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. తక్షణమే కబ్జా జరిగిన ప్రాంతాన్ని విచారించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఎర్రవెల్లి ఫామ్ హౌస్లోబీఆర్ఎస్ఎల్పీ భేటీ

**- అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం**
**- హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**
**- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఎర్రవెల్లిలో**



మర్కుక్ మేజర్ న్యూస్: ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం మాజీ సీఎం కేసీఆర్ సమావేశమ య్యారు. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనుసరించా ల్సిన విధానంపై దిశానిర్దేశం చేశారు. గత ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను అసెంబ్లీలో ఎత్తిచూపేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. హైడ్రా, లగచర్ల ఘటన లపై కూడా ప్రశ్నించాలని చెప్పారు. కేటీఆర్, హరీశ్రరావు, పల్లా రాజేశ్వర్రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మర్రి రాజశేఖర్రెడ్డి, మాధవరం కృష్ణారావు,



పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, గంగుల కమలాకర్, చింత ప్రభాకర్, సుధీర్రెడ్డి, అనిల్ జాదవ్, పాడి కౌశిక్ రెడ్డి, మానిక్ రావ్, వివేక్ మందా గౌడ్, బండారు లక్ష్మారెడ్డితోపాటు ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, సుంకరి రాజు, షేర్ సుభాష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, యాదవ రెడ్డి, నవీన్కుమార్ రెడ్డి, మధుసూదనా చారి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ రమణ, దేశపతి శ్రీనివాస్, మధుసూదన్ టాటా, వాణి దేవి, రమణా రెడ్డి సమావేశానికి హాజరయ్యారు.

# ఉద్యోగాలు సాధించడం అభినందనీయం

## -సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గుండారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులలో 9 మంది ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం గుండారం ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన జతనం రూపేష్,గౌరీ ప్రేమ్,కర్రావుల హర్షవర్ధన్,బొల్లి శివప్రసాద్,గుంటి సతీష్ లను ఉపాధ్యాయులు రెడ్డి సృజన,పొన్నం వనిత,పాము చంద్రశేఖర్ లతో కలిసి శాలువా కప్పి సన్మానించి అభినందించినట్లు హన్మండ్ల భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఒకే పాఠశాలలో చదివిన 9 మంది పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని.విద్యార్థులు ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని భాస్కర్ సూచించారు.పూర్వ విద్యార్థులు సాన వేణు, రమేష్,అర్కాల శ్రీకాంత్,సంతోష్,శశిధర్,రాజు అనూష తదితరులు పాల్గొన్నారు.

# అనాథ యువతి వివాహానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన ఆందోలు ఆలేఖ్య అనే యువతి వివాహానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. అమ్మాయి చిన్న వయసులోనే తల్లిదండ్రులు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వివాహం ఖర్చులకు గాను యువతికి పది వేయిల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా యువతి సంరక్షకులు కష్ట సమయంలో మాకు సహాయం చేసిన సందర్భంగా మాదాసు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ సభ్యులు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, నాయకులు రామగౌడ్, బుచ్చిరెడ్డి, రాములుగౌడ్, అయ్యేలం, బాలయ్య, రాజు, రమేష్, కిష్టారెడ్డి, గోపాల్ రెడ్డి, నాంపల్లి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

### మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి



తొగుట,మేజర్ న్యూస్: గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన మండల పరిధిలోని లింగాపూర్ పారిశుద్ధ కార్మికుడు బిక్షపతి తల్లి ఇటీవల మరణించగా ఆదివారం రోజున దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు తొగుట మాజీ ఎంపీపీ లతా నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం

### నూతన కమిటీ ఎన్నిక



మునిపల్లి మేజర్ న్యూస్: మునిపల్లి మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ మండల కమిటీని బుదేరా చౌరస్తాలో గల ఎల్లలింగ ఆశ్రమంలో ఆదివారం నాడు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు మరెల్లి ధనంజయ, జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ , జిల్లా ముఖ్య సలహాదారు ఎం బర్తప్ప ఆధ్వర్యంలో మునిపల్లి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా న్యాలకంటి వీరన్న, అధ్యక్షులుగా పట్లోళ్ల వీరన్న, ప్రధాన కార్యదర్శిగా నీలం మల్లేశం, కోశాధికారిగా మల్లన్న, ఉపాధ్యక్షులుగా సతీష్ కుమార్, కోవూరి నవీన్ కుమార్, మండల కమిటీ యూత్ గౌరవాధ్యక్షునిగా గంగారం జ్ఞానేశ్వర్, అధ్యక్షునిగా అతినారం శేఖర్, ఉపాధ్యక్షులుగా బోడపల్లి నర్సింలు, సెక్రటరీగా రాయిపల్లి గోపాల్, జాయింట్ సెక్రటరీగా పట్లోళ్ల సుధాకర్, కోశాధికారిగా దుకాణం సంగమేశ్వర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ తనిఖీలు నిర్వహించిన చేర్యాల ఎస్ఐ నిరేష్



చేర్యాల మేజర్ న్యూస్ : గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒక కంటితో కనిపెడుతూ ఉండాలి.గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చేర్యాల ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం గారి ఆదేశానుసారం చేర్యాల మండల కేంద్రంలో పాన్ డబ్బాలలో కిరాణా షాపులో మండల కేంద్రంలో గ్రామ శివారు ప్రాంతంలో మరియు చుంచనకోట గ్రామంలో ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా చేర్యాల పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# జాతీయస్థాయి జూడో పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



కోహెడ:మేజర్ న్యూస్ :జాతీయ స్థాయి జూడో పోటీలకు మండలంలోని నాగసముద్రాల మోడల్ స్కూల్ లో ఇంటర్ చదువుతున్న గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మేడవేణి రామ్ చరణ్ ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు భరత్ తెలిపారు.వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ లోని కెమిస్ట్రీ భవన్ లో ఈ నెల 3 వ తేది నుండి 5 తేది వరకు జరిగిన ఎస్జిఎఫ్ తెలంగాణ అండర్ 19 ఛాంపియన్షిప్ లో మేడవేని రామ్ చరణ్ -90 వేట్ కేటగిరిలో పాల్గొని రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని సిద్దిపేట జిల్లా ఎస్జిఎఫ్ అండర్ 19 సెక్రెటరీ సమ్మయ్య తెలిపారు.డిసెంబర్ 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్ర లోని లుధియానాలో జరిగే అండర్ 19 జూడో పోటీలలో -90 వెయిట్ కేటగిరి లో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొంటున్నారని తెలిపారు.రామ్ చరణ్ 2023 లో రాష్ట్ర స్థాయి అండర్ 17 విభాగం లో ఎస్ జి ఎఫ్ పోటీలలో రెండవ స్థానంలో నుంచి సిల్వర్ మెడల్ సాధించాడు.విద్యార్థి తో ఎక్కువ సమయం కాలేజీ లో ప్రాక్టీస్ కి కేటాయించి ఫిజికల్ డైరెక్టర్ వద్ద మెలికలు నేర్చుకొని రాష్ట్రస్థాయిలో బంగారు పతకం తో పాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు.ఎంపికైన రామ్ చరణ్ జాతీయస్థాయిలో మంచిగా ఆడి మోడల్ స్కూల్ కి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తెస్తారని మెడల్ సాధించాలని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ నర్సింలు రాంచరణ్ నీ అభినందించారు.

# రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన గజ్వేల్ బి ఆర్ ఎస్ ఇంచార్జి వంటేరు



గజ్వేల్ మేజర్ న్యూస్ :బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు పూర్తి అండగా బి ఆర్ ఎస్ పార్టీ ఉంటుందని మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణం పదో వార్డుకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిక్కుడు కిరణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఆదివారం గజ్వేల్ లోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో బి ఆర్ ఎస్ పార్టీ నుండి మంజూరైన ప్రమాద బీమా 2 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని పార్టీ కార్యకర్త చిక్కుడు కిరణ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు, ఒక్క గజ్వేల్ నియోజకవర్గంలోనే దాదాపు 97,500 సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ అన్నారు దాదాపు ఇప్పటివరకు 380 మృతుల కుటుంబ సభ్యులకు7 కోట్ల 60 లక్షల రూపాయలు బిఆర్ఎస్ ప్రమాద బీమా నుండి అందించడం జరిగిందన్నారు, కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం ప్రమాద బీమా లాంటి సౌకర్యాన్ని కల్పించారన్నారు, భారతదేశంలోని ఏ పార్టీ కూడా కార్యకర్తల కోసం ఇలాంటి సౌకర్యాన్ని కల్పించలేదన్నారు, కార్యకర్తను కంటికి రెప్పల టిఆర్ఎస్ కాపాడుకుంటుందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు, కార్యకర్తల కోసం ఏ ఆపద వచ్చిన తాము అందుబాటులో ఉంటామని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు, రాబోయే ఎన్నికలలో అధికారం మనదే అని ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను కాంగ్రెస్ పథకాల అమలుకు నిరంతరం ప్రశ్నిస్తూ ఉండాలని కాంగ్రెస్ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలను పిలుపునిచ్చారు అబద్దాలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో విఫలమై రోజుకు ఒక డ్రామా తో రాజకీయ లబ్ది పొందుతుందని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో అసమర్ధ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యమేలుతుందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన ప్రజలు విసుగు చెందారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయుద్దీన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్ మీరా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, నాయకులు ఆకుల దేవేందర్, గుంటుకు రాజు, బాబా షేర్ అలీ, ఉమర్, అహ్మద్, పాల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమే అధ్యక్షుడు సురేందర్

రామచంద్రపురం మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమే. భారత రాజ్యాంగంలో వెనుకబడిన కులాలకు రిజర్వేషన్ కల్పించింది , వారు అన్ని రంగాలలో సమానంగా అభివృద్ధి చెంది అందరితో సమానంగా ఆదరించబడాలని. ఆనాడు ప్రత్యేక రిజర్వేషన్ ప్రవేశపెట్టారు అయితే గత 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ షెడ్యూల్ కులాలలో ఉన్న 59 ఉప కులాలకు న్యాయం జరగాలని అందుకు ఎస్సీ వర్గీకరణ జరగాలని పోరాటం చేస్తున్నది న్యాయసమతం. దాన్ని ఇటీవల సుప్రీంకోర్టు సైతం గుర్తించి రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇవ్వటం అభినందన్నాల్సిన విషయం. అందుకు ఒక వర్గం వారు అడ్డుకోవటం సరైనది కాదు.అందరం కలిసి అందరికి న్యాయం జరిగే విదంగ వర్గీకరణకు ఎస్సీలు అందరు సలహా సూచనలు ఇస్తే బాగుంటుంది.అడ్డుపడటం సరైనది కాదని. ఎస్సీ లో ఉన్న 59 ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా వర్గీకరణ జరుపుకోవడం అందరికీ మంచిదని బిహెచ్ఇఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సురేందర్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాను.

# పట్టుబడ్డ పేకాట రాయుళ్లు పరారీలో ముగ్గురు వ్యక్తులు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి:మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని తెలంగాణలో ని ప్రసిద్ధ ఏడుపాయల వనదుర్గ భవాని గుడికి వెళ్లే దారిలో కురవగడ్డ లో వెలసిన గెస్ట్ హౌస్ పై హైద్రాబాద్ కు చెందిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు చిక్కిన పేకాట రాయుళ్లు పేకాట ఆడుతున్న 11 మందిని పట్టుకున్నారు పేకాటలో సుమారు 12 లక్షల రూపాయలు క్లైన్ నగదు 49.190 రూపాయలు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం మెదక్. హైదరాబాద్. మంచిర్యాల చెందిన వ్యక్తులు చాలా రోజులుగా కురువ గడ్డలోని ఉన్నటువంటి శ్రీ దుర్గా గెస్ట్ హౌస్ లో ఆడుతున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు పేకాట కాకుండా వివిధ రకాలకు సంబంధించిన బెట్టింగులు నిర్వహిస్తున్నారు ఒక వ్యక్తి తన వ్యవసాయ పొలాన్ని అమ్ముకొని చాలా రోజులు పేకాట బెట్టింగులకు అలవాటు పడ్డాడని కుటుంబ సభ్యులు హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు ఈ సమాచారం కొల్చారం హైదరాబాద్ పోలీస్ మేరకు11 మంది పేకాట బెట్టింగ్ రాయుళ్లని అరెస్టు చేశారు అక్కడ ఉన్న వారి కార్లను జప్తు చేశారు. మొబైల్ ఫోన్స్.10. స్వాధీనం చేసుకున్నారు. దీనితోపాటు క్యాష్ మిషన్ కూడా స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న వెంకట్ రెడ్డి మరియు సాయి గౌడ్. సంతోష్ సింగ్ నీ పట్టుకొని తగు చర్యలు తీసుకుంటామని



తెలియజేశారు పట్టుబడ్డ పేకాట వ్యక్తులను స్థానిక కొల్చారం పోలీస్ స్టేషన్ లో రిమాండ్ చేశారు. రిమాండ్ అయినా వ్యక్తులు. సూకవరపు హరిబాబు. శ్రీనివాసరావు. మంతెన వాసు. తాళ్లపల్లి మల్లయ్య. కొల్లపాక సంతోష్. మాదారెడ్డి నారాయణ. కావలి శివకుమార్. పొదిళ్ల ఆంజనేయులు. రేపూరి శ్రీనివాసరావు. గుర్రాల అశోక్. రొయ్యపల్లిగోపాల్. పోలీసులకు చిక్కారు. పేకాట నిర్వాహకులు ముగ్గురు పరారీలో ఉన్నట్టు డిఎస్పి ప్రసన్నకుమార్. మెదక్ సిఐ రాజశేఖర్ రెడ్డి. కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్. పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రెస్ మీట్ లో వివరించారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొమురవెల్లి మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా ఐనాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996బి1997 వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా పూర్వ విద్యార్థులు దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలిశారు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఒకరిని ఒకరు పలుకరించుకున్నారు .వారికి విద్యబుద్ధులు నేర్పిన గురువులను పూలమాల వేసి శాలువాతో సత్కారించి జ్ఞపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ శ్రీరాములు నర్సింలు జనార్ధన్ విద్యార్థులు వెంకట్ రెడ్డి జైన నరేష్ నాగరాజు నరసింహారెడ్డి మల్లికార్జున్ వెంకట్ రెడ్డి స్వామి రాజయ్య శ్రీనివాస్ రవికాంత్ చంద్రం రఘుపతి సుధాకర్ మధు నసియా అసిన్ పుష్పలత వాసవి పద్మ స్వరూప వనిత శ్రీలత సులోచన చంద్రకళ కనక లక్ష్మి శోభ సబియా హాజరు కాగ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదకు సాయం




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.: మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పరి సంగయ్య కు GMR ఫౌండేషన్ చైర్మన్ గుజ్జప్ప మచ్చేందర్ నిత్యవసర సరుకులు అందించి వారికి ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ సాగర్, సంతోష్ నాయక్, శంకరంపేట మండలం కురుమ సంఘం యూత్ అధ్యక్షులు మల్లేశం, హన్మంతు సాగర్, సంతూ, శ్రీకాంత్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## చుంచనకోట గ్రామంలో చిన్నారిపై కుక్కల దాడి



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో శ్రీపతి కమలేష్ కుమారుడు ఆడుకునే సమయంలో ఇక్కడికి వచ్చిన కుక్కలు ఆ చిన్నారిపై దాడి చేయడం హుటా హుటిన సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. కాబట్టి గ్రామపంచాయతీ, రాష్ట్రప్రభుత్వం కుక్కలపై చర్య తీసుకోవాలి మరింత పెద్ద దాడులు జరగకుండా తక్షణమే పరిష్కరించాలని ఆ తండ్రి ఆవేదన.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

**- ఎస్పై పోచయ్య**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని ఎస్సై పోచయ్య హెచ్చరించారు. రేగోడు ఎస్సై ఆదివారం మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన కేసు నమోదు చేస్తామని అన్నారు. ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన తగు ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఎస్సై పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
9 డిసెంబరు 2024

# మంత్రి జన్మదిన సందర్భంగా థ్రెడ్ ఆర్ట వేసిన విద్యార్థికి జహాంగీర్ ను అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహా



మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన దూదేకుల జహంగీర్ అనే విద్యార్థి 60 కిలోల దారంతో రైకోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి సహకారంతో థ్రెడ్ ఆర్ట్ రూపొందించి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినము సందర్భంగా అందజేశారు .ఈ సందర్భంగా బిగ్ థ్రెడ్ ఆర్ట్ వేసినందుకు ఆదివారం మంత్రి నివాసానికి విద్యార్థి జహంగర్ ని పిలిపించి శభాష్ బాగేసావ్ నీవు వేసిన ఆర్ట్ చాలా బాగుంది విద్యార్థిని అభినందించారు ఈ కార్యక్రమంలో రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి/ ఏఎంసి డైరెక్టర్ మహేష్, మైనార్టీ అధ్యక్షులు ఇస్మాయిల్ ,కలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందజేత ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల గ్రామ రైతు వేదికలో ఆదివారం సిర్గాపూర్ మండల పరిధలోని పలు గ్రామలకు చెందిన మొత్తం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు మొత్తం 41 మరియు సీఎంఆర్ఎఫ్ మొత్తం 35 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు,గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా కాకుండా మ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు చేసే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు ప్రతి ఒక్కరికి మా ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని



అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి,కృష్ణ, తేజ రావు,జామిల్,జైరాజ్ జ్ఞానేశ్వర్ పాటిల్ మదు,భూమ్ గోండ,రమేష్, దేవదస్,మోహన్ రెడ్డి,శ్యామ్ ముదిరాజ్,విఠల్,నరేందర్,జంగం రాములు,వీర చరి, లక్ష్మయ్య,కృష్ణ మూర్తి,యేషప్పా,ప్రజా రావు ,మాణిక్ ,సల్మాన్,మరియు నాయకులు,తదితర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నల్లవాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టులో ఆదివారం ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువల పరిధిలోని 4,వెయిల ఎకరాలకు సాగు నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నల్లవాగు ప్రాజెక్ట్ ద్వారా కుడి మరియు ఎడమ కాలవలకు దాదాపు 4వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు అలాగే నల్లవాగు ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ ఎకరాలకు నీరు అందించే విధంగా నేను మరియు మా ప్రభుత్వం కృషి చేస్తుందని వారు అన్నారు మరియు నల్లవాగు ప్రాజెక్టు మత్స్య అభివృద్ధి మరియు సెక్టార్ పథకం ద్వారా 100% రాయితీ పై చేప పిల్లలను గత కొన్ని రోజుల క్రితమే విడుదల చేశాం అన్నారు గత పాలకులు 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ నాయకులు నల్లవాగు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు కేవలం వారి సొంత లాభం కోసమే వారి పంటల కోసమే నీటిని విడుదల చేసేవారు పేద ప్రజల కోసం ఏ మాత్రం పట్టించు కోలేదు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి గుండు నరేందర్ మాజీ జెడ్పిటిసి గుండు మోహన్,బండారి సాయిలు శ్యామ్ ముదిరాజ్,జితేందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, మల్లొడ్డి తుకారం వీర చరి,



లక్ష్మయ్య, జైరాజ్,మోహన్ రెడ్డి, రాజేందర్ పాటిల్,ఈగ మొగులయ్య, జ్ఞానేశ్వర్ పాటిల్ మదు,నరస గౌడ్,గైనీ హనుమంతు, భూమ్ గోండా,రమేష్,నారాయణ,దేవాదాస్,పండరి,కృష్ణ,తేజ రావు, మాసన్ పల్లి కృష్ణ, హన్మండ్లు కురుమ,రామ కిషన్, మరియు ఇరిగేషన్ డిఈఈ పవన్ కుమార్ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్యూటీఎఫ్ 6వ విద్య మహాసభలో పాల్గొన్న

## ఎమ్మెల్యే, ఎంపీ ఎమ్మెల్సీ

నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా 6వ విద్య మహాసభలలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్ ప్రముఖ ప్రొఫెసర్ మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డికి శాలువా కప్పి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట మరియు జిల్లా టీఎస్ యుటిఎఫ్ ఫెడరేషన్ సంఘం అధ్యక్షులు ఉపదక్షులు కార్యదర్శులు,మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# నేడే సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి



తొగుట ,మేజర్ న్యూస్ : నేడు మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరుగుతుందని ఆదివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమని ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయతం చేయాలిని పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: పెద్ద శంకరంపేట మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించే వారన్నారు ,గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా కాకుండా మ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు చేసే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు కాంగ్రెస్ నాయకులు దానం పల్లి నారా గౌడ్ ఆర్యన్ సంతోష్ కుమార్ అలుగుల సత్యనారాయణ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో

## విజయఃం సాధించిన వారికి సన్మానించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గా కట్ట శంకర్ ముదిరాజ్ నారాయణఖేడ్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు జయందేర్ శంకరంపేట్ మండల అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందారు వారిని శనివారం సన్మానించిన ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్ర శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు ఉత్సవంలో భాగంగా ఈనెల 7వ తేదినచచి 9వ తేదివరకు జరిగే కార్యక్రమంలో ట్యాంక్‌బాండ్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా,సెక్రెటరియేట్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మొత్తం 21 ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చే శారు. ఈ శిబిరాలో వైద్యాధికారులు,పారా మెడికల్ సిబ్బంది మొత్తం కలిపి 125 మంది పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు వివిధ రకాల మందులను అందుబాటులో ఉంచడం జరిగింది,కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు శిబిరంలో వైద్యులు,మందులు అందుబాటులో ఉంచారు. ప్రతి ఉచిత వైద్య శిబిరం దగ్గర ఒక 108 అంబులెన్స్,హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున మరో అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచంం జరిగింది. శని,ఆది వారాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆర్.వి. కర్ణన్, ప్రజా ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాక డైరెక్టర్ డా. రవీంద్ర నాయక్‌లు వైద్య శిబిరాలను సందర్శించి, సందర్శకులకు అందుతున్న వైద్య సేవల గురించి,సిబ్బంది, మందుల వివరాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్‌ఛార్జీ డా. శ్రీధర్, ఖైరతాబాద్ డి.ఎం.హెచ్.ఓ.డా. తుకారాం,ఎల్బీనగర్ డి.ఎం.హెచ్.ఓ. డా. పి. చంద్రశేఖర్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా డి.ఎం.హెచ్.ఓ. డా. రఘునందన్,ఆర్.హెచ్. అండ్ డబ్ల్యు.టి.సి. డా. పద్మజ,రీజినల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ డా. వి. రాజశేఖర్,అడిషనల్ డైరెక్టర్ డా. అమర్‌సింగ్,జాయింట్ డైరెక్టర్ డా. శ్రీనివాస్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర డా. సాయిబాబా, డా. మురళీధర్,డా.జయశ్రీ,డా. హేమలత, జిల్లా మాస్ మీడియా అధికారి జె. రాములు పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారులను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్-సౌత్ జోన్ టీమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినియోగదారులకు రహస్యంగా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర డ్రగ్స్ రాకెట్‌ను టాస్క్‌ఫోర్స్,సౌత్ జోన్ టీమ్ పోలీసులు వలపన్ని పట్టుకుని వారివద్దనుంచి రూ.4.5 లక్షల విలువైన బ్రౌన్ హెరాయిన్‌ను పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....పశ్చిమ బెంగాల్‌కు చెందిన జమల్ మోమిన్ (38) తాత్కలికంగా మొఘల్‌పురాలో నివసిస్తున్నాడు. మీర్‌చౌక్‌కు చెందిన షేక్ షాబాజ్ (26),వినియోగదారుడు సయ్యద్ అబ్దుల్ మాజీద్ (32)లు డ్రగ్స్‌ను ఇద్దరు నిందితులుకల్సి నగరంలో డ్రగ్స్‌ను అమ్మితే అధికంగా డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో, ఓ పథకాన్ని రచించి, బెంగాల్‌లో తక్కువ ధరకు డ్రగ్స్‌ను తీసుకువచ్చి, నగరంలో అధిక ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, సయ్యద్ అబ్దుల్ మాజీద్‌కు అమ్ముతుండగా, అక్కడే మాటువేసిన తమ పోలీసులు,సౌత్ జోన్ టీమ్ పోలీసుల సహకారంతో దాడిచేసి వారివద్దనుంచి 50 గ్రాముల బ్రౌన్ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేందర్,ఎస్.ఐ.లు కె. నర్సింహులు,జి. ఆంజనేయులు, ఎన్, నవీన్,పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వినతి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. రేపు జరిగే శాసనమండలి సమావేశా లలో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ప్రస్తావిస్తానన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ పాయింట్ తెలంగాణ రాష్ట్ర స్క్వాష్ ఛాంపియన్‌షిప్ 2024 విజేతలు ఆర్య, ద్వివేది, కరణ్ వశిష్ట్







హైదరాబాద్, మేజర్‌న్యూస్: డిసెంబర్ 6 నుండి 8 వరకు గేమ్ పాయింట్ హైటెక్ అరేనాలో నిర్వహించిన గేమ్ పాయింట్ తెలంగాణ రాష్ట్ర స్క్వాష్ ఛాంపియన్‌షిప్ 2024 ఘనంగా ముగిసింది. అద్భుతమైన ప్రతిభను, ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లను ప్రదర్శించిన ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది విభాగాల్లో 90 మంది పాల్గొన్నారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్క్వాష్ టోర్నమెంట్‌గా ఈ ఛాంపియన్‌షిప్ తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. తెలంగాణ స్క్వాష్ రాకెట్స్ అసోసియేషన్, గేమ్ పాయింట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ మూడురోజుల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటగాళ్ల మధ్య పోటీ వాతావరణాన్ని సృష్టించింది. బాయ్స్ అండర్-13, గ ర్ల్స్ అండర్-15 విభాగాల్లో యంగ్ ప్లేయర్లు తమ నైపుణ్యం, పట్టుదలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు నిర్వహించబడ్డాయి, ఇందులో టాప్ ప్లేయర్లు అద్భుతమైన అథ్లెటిసిజాన్ని ప్రదర్శించారు.పురుషుల 35, 40, 45 పైసం వయసు విభాగాలను చేర్చడం ద్వారా ఈ ఈవెంట్ చిలకరించదగిన సమానత్వాన్ని ప్రోత్సహించింది, దాంతో సీనియర్ ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం పొందారు.ముగింపు వేడుకలో గేమ్ పాయింట్ తెలంగాణ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ చైర్మన్ అదిత్య రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం టోర్నమెంట్ అద్భుతంగా జరిగింది. ప్రతి మ్యాచ్‌లో పాల్గొనేవారి పోటీతత్వం మరింత పెంచింది. తెలంగాణలో స్క్వాష్ ఆటగాళ్లకు వేదికను అందించి, వారిని ప్రోత్సహించడం గేమ్ పాయింట్‌కు గర్వకారణం. ఈ ప్రతిభావంతులైన క్రీడాకారులు మరింత ఉన్నత శిఖరాలను చేరుతారని ఆశిస్తున్నాం అన్నారు.
డిసెంబర్ 8న ఫైనల్స్, విజేతలకు బహుమతులు అందించే అవార్డుల కార్యక్రమంతో ఈ ఛాంపియన్‌షిప్ ముగిసింది.బాయ్స్ అండర్-13 (13) విజేతగా తనుజ్ రెడ్డి పులి,రన్నర్‌అప్‌గా ప్రభాస్ కొండపర్తి,గర్ల్స్ అండర్-15 (15)విజేతగా అర్నా ద్వివేది, రన్నర్‌అప్‌గా ధృతి గంజి,బాయ్స్ అండర్-17 (17) విజేతగా రాజ్‌వీర్ గ్రోవర్,రన్నర్‌అప్‌గా రోహన్ అరిగల. పురుషుల విభాగం విజేతగా కరణ్ వశిష్ట్,రన్నర్‌అప్‌గా రణవీర్ గ్రోవర్,మహిళల విభాగం విజేతగా ఆర్య ద్వివేది,రన్నర్ అప్‌గా సాన్విశ్రీ,పురుషుల 35పైసం వయసు (35)విజేతగా సుర్వేష్ చౌహాన్,రన్నర్‌అప్‌గా సోలి కొలాహ్,పురుషుల 40 పైసం వయసు (40) విజేతగా ప్రియతోష్ దుబే,రన్నర్‌అప్‌గా మయాంక్ మల్హన్,పురుషుల 45 పైసం వయసు (45)విజేతగా భరత్ దానం,రన్నర్‌అప్‌గా రామ్ బట్టులలు నిలిచారు.ఈ టోర్నమెంట్ నూతన టాలెంట్‌కు వేదికను అందించడమే కాకుండా, తెలంగాణలో స్క్వాష్ క్రీడను అభివృద్ధి చేయడంలో గేమ్ పాయింట్ వైఖరికి సాక్ష్యంగా నిలిచింది. బహుమతులను తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు రావు, తెలంగాణ స్క్వాష్ రాకెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీశైలం అందించారు.

# నేడు బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన జిహెచ్‌ఎంసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి - దుండిగల్ మున్సిపాలిటీ లకు చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలతో మల్కాజిగిరి జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం గండి మైసమ్మలోని తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా మేడ్చల్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేపట్టనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో బిఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొనే విధంగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా వాలంటీర్లు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రారంభోత్సవ ఏర్పాట్లను, సభాస్థలి, పార్కింగ్ స్థలాలను వారు పరిశీలించారు



# ఆ విగ్రహం తెలంగాణ తల్లి కాదు 'కాంగ్రెస్ తల్లి'!- డా.నందిని సిధారెడ్డి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : కాంగ్రెస్‌ప్రభుత్వం పెడుత్తున్న విగ్రహం తెలంగాణ తల్లి కాదని 'కాంగ్రెస్ తల్లి' అని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా.నందిని సిధారెడ్డి అన్నారు. తెలంగాణ రచయిల సంఘం పదేళ్ళసభ రవీంద్రభారతిలో జరిగింది. ఈ సభలో నందిని మాట్లాడుతూ పాలనలో పార్టీలు మారినప్పుడల్లా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలా? అని ఆయన ప్రశ్నించారు. ఉద్యమ ఆకాంక్షలకు ప్రతిరూపంగా వచ్చిన ఉద్యమస్ఫూర్తి రగిల్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చాలనుకోవడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరే కించారు. తెలంగాణ రచయితలు, కవులు,కళాకారులు కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరులను ఖండించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలుగు సినిమా హీరోలు,హీరోయిన్లు తెలంగాణభాషను మాట్లాడుతున్నాని, తెలంగాణ భాష మార్కెట్ వస్తువు అయిపోయిందని, తెలంగాణభాషను కూడా సరిగా వాడటం లేదని,కృత్రిమంగా భాష తయారయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణతల్లి, తెలంగాణభాషను కాపాడుకోవాలని ఆయన కోరారు. తెలంగాణసాంస్కృతిక చిహ్నాలు కాకతీయుల కళాతోరణం, బతుకమ్మ, చార్మినార్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు.కోట్లు, ఓట్లు, కుర్చీలు తెలంగాణ రచయితలకు అవరసం లేదని, ఈ రచయితలు అమ్ముడుపోరని అన్నారు. సాహిత్యరంగం అమ్ముడుపోలేదని అన్నారు.టీఆర్ఎస్‌తన తెలంగాణఅస్తిత్వాన్ని వదులుకుని బీఆర్ఎస్ అయ్యిందని తెలంగాణ తల్లి అంశంపై ప్రశ్నించే సత్తా ఉన్నది తెలంగాణ రచయితల సంఘమేనని అన్నారు.మహాకవి దాశరథి రాసిన కొన్ని వాక్యాలను కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ తల్లి పీఠంపై వేయాలని తాము సూచించామని, దాశరథి అగ్రవర్ణానికి చెందిన వాడుకదా అంటూ ప్రభుత్వం తమ సూచనను పక్కన పెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేసారు. తెలంగాణఅస్తిత్వ ఉద్యమచైతన్యాన్ని కాపాడే బాధ్యత రచయితలపైనే ఉందని నందిని పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడం సరికాదని, కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ తల్లి అభయ హస్తం కాంగ్రెస్ తల్లిగా భావన కల్గిస్తుందన్నారు. ప్రభుత్వ పక్షం,ప్రతిపక్షం కాదు కవులు,రచయితలు,కళాకారులు తెలంగాణప్రజల పక్షాన నిలుస్తారని నందిని పేర్కొన్నారు.మద్రాసు నుండి ఆంద్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ఆంధ్రమాత ను తెచ్చుకున్నామని, సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు తల్లిని తెచ్చుకున్నామని,తెలంగాణ ఉద్యమంలో తెలంగాణతల్లి ఆవిష్కరింపబడిందని నందిని పేర్కొన్నారు. మరో తెలంగాణ తల్లిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం సరికాదని నందిని పేర్కొన్నారు.కవి నిఖిల్వేర్ మాట్లాతూ తెలంగాణ ఏర్పడితే తెలుగుసాహిత్యం చీలిపోయి ప్రమాదంలో పడుతుందనే అపోహ ఉండేదని,కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలుగు సాహిత్యం మరింత ప్రజాపక్షంగా నిలిచి వర్ధిల్లుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా.నాళేశ్వరం శంకరం,పరాంకుశం వే ణుగోపాలస్వామి, కందుకూరి శ్రీరాములు,గణపురం దేవేందర్ తదతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాగృతిచే ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమం

▸▸ ప్రభుత్వ పాఠశాలలో నేల ప్రాముఖ్యత గురించి అవగాహన ▸▸ కృత్రిమ ఎరువులు, విష రసాయనాలు వద్దు

▸▸ జీవామృతం లాంటి సహజ ఎరువులు వాడుదాం ▸▸ భూసారాన్ని కాపాడుకుందాం - పర్యావరణ వేత్త భావన శ్రీనివాస్

▸▸ భూమాతకు నష్టం కల్గించబోమని విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రమాణం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:డిసెంబర్ 5 ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా జీహెచ్ఎంసి స్వచ్ఛ భారత్ మిషన్ పిలుపు మేరకు జాగృతి అభ్యుదయ సంఘం మరొక ముందడుగు వేసింది. నేటి బాలలే రేపటి పౌరులు అన్న పెద్దల మాటలను నమ్ముతూ విద్యార్థి దశ నుండే పిల్లల్లో నేల ప్రాముఖ్యత అవసరం గురించి నేలతల్లి కాలుష్యం వల్ల తలెత్తే దుష్పరిణామాలు, పరిష్కార మార్గాల గురించి విద్యార్థులకు చెప్పి వారిని చైతన్య పరచాలనే సదాశయంతో పోచంపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యారాలు ఆహ్వానం మేరకు వారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి పర్యావరణ ప్రేమికుడు, సామాజిక సేవకులు భావన శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్న తల్లి 9 నెలలు మోస్తే నేల తల్లి 90 సంవత్సరాలు మొయ్యాలని అటువంటి నేలమ్మ గర్భంలోకి వ్యవసాయం పేరుతో హానికారక కృత్రిమ ఎరువులు, విష రసాయనాలు చొప్పించడం వలన నేల సారం కోల్పోయి కొన్నాళ్లకు చౌడు భూములుగా తయారై శాశ్వతంగా జీవాన్ని కోల్పోతుంద ని వాటి స్థానంలో గోమయం, గో మూత్రం తదితర మిశ్రమాలతో చేసిన జీవామృతం లాంటి సహజ ఎరువులు వాడడం వలన భూసారం పెరగడంతో పాటు మట్టిలో ఫ్రెండ్లీ బాక్టీరియా వృద్ధి చెంది పంటల అధిక దిగుబడి కి దోహదపడతాయన్నారు. ఏక వినియోగ ప్లాస్టిక్ ఉత్పత్తులను విచ్చల విడిగా వాడి పారేయడం లన అవి పంట భూముల్లోకి ఇంకి పోకుండా అడ్డుపడతాయని, తద్వారా భూగర్భజలాలు అడుగంటి పోతాయన్నారు. తిరిగి వాడుకునే వస్తువుల వినియోగంతో ప్లాస్టిక్ కు స్వస్తి చెప్పవచ్చన్నారు. మార్కెట్లో అందుబాటులో ఉన్న ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ ఉత్పత్తులను శ్రీనివాస్ ప్రదర్శించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఇక నుండి భూ మాతకు నష్టం కల్గించే ఏ పని చేయబోమని ప్రమాణం చేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి వాటికి సంరక్షణ గార్డులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు కమలకుమారి, శ్రీలత, మెర్సీ, నిర్మల, కరుణాదేవి, హిమబిందు, సుబ్బారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హాస్టళ్లలో మెరుగైన వసతులు - సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కాంగ్రెస్ పార్టీ పాలన చేపట్టిన నాటి నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మేరగైన వసతులు కల్పించడం జరుగుతుందని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తెలిపారు. సంవత్సర పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు సంక్షేమ పథకాల అమలు పరిశీలన కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఆరోగ్యనగర్‌లో గల గిరిజన బాలుర వసతి గృహమును సీఎన్.రెడ్డి ఆదివారం సందర్శించి అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులతో చర్చించారు. వారితో పాటు అక్కడే భోజనం చేసి నిబంధనల ప్రకారం విద్యార్థులకు ప్రతీ రోజు నాణ్యమైన అహారం అందజేయాలని సీఎన్.రెడ్డి వార్డెన్ వినోద్ జ్యోషి కి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఫెల్ కాలనీకి నూతన కమిటీ ఎంపిక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సీఫెల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పి.కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఓంరాజ్, ఉపాధ్యక్షుడుగా కిరణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా ఆర్. చంద్రకళ, కోశాధికారిగా శేషగిరిరావు, సలహాదారులుగా సోమయ్య,చంద్రకళ,పెదిరాజు ఎంపికైనారు.

# సాహిత్యశ్రీ బండారుపల్లికి సత్కారం..




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సాహిత్యశ్రీ బండారుపల్లి రామచంద్రరావు కు ఆత్మీయ సత్కారం జరిగింది.అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళనం తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీతలను అభి నందన సత్కారం చేసారు. ఈకార్య క్రమం అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసి యేషన్ సాంస్కృతిక కేం ద్రంలో ఈకార్యక్రమం జరిగింది. రచయిత, ఆధ్యాత్మిక వేత్త సాహిత్య శ్రీ పురస్కార గ్రహీత వెంకటేశ్వర స్వామిపై ఏడుస్తుతి రచనల కవిత్వాన్ని తీసుకువచ్చిన బండారుపల్లి రామచంద్రరావును ఘనంగా సత్కరించారు. తెలుగు విశ్వవిద్యాలయం వీసీ డా.వెలుదండ నిత్యానందరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

# గూగీ ప్రాపర్టీ వారి గూగి ఐడియా శోభనాథ్ అపార్ట్‌మెంట్స్ గ్రాండ్ లాంచ్

- ప్రాజక్టు బ్రోచర్‌ను ఆవిష్కరించిన టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ - మధు యాష్కిని సత్కరించిన గూగీ చైర్మన్ షేక్ అక్బర్






వనస్థలిపురం,మేజర్‌న్యూస్:గూగి గ్రూప్ ఆధ్వర్యంలో పోచారంలో నూతనంగా నిర్మిస్తున్న గూగి ఐడియా శోభనాథ్ అపార్ట్‌మెంట్స్ గ్రాండ్ లాంచ్ కార్యక్రమం శనివారం రాత్రి ఎల్బీనగర్‌లో నిర్వహించారు. టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై కొత్త ప్రాజక్టుకు సంభందించి కంపెనీ తయారు చేసిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. గూగి చైర్మన్ ఫేక్ అక్బర్, వారి వ్యాపార భాగస్వాములు అంతా కలిసి రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా 16 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ స్లో అయిందనేది బోగస్ ప్రచారం అని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రియల్ ఎస్టేట్ మీద మంచి అవగాహన ఉందన్నారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మూసీ పునరుజ్జీవనం ద్వారా పొల్యూషన్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చి దిద్దాలి అనేది ప్రభుత్వం ల్యంగా ఉందని, సేఫ్ సెక్యూరిటీ సిటీగా, గంగ, జమున తహజీబ్ లాగా మత సామరస్యంతో ప్రజలు జీవించడం హైదరాబాద్ ప్రత్యేకత అన్నారు. 16 వేల మందికి గూగి సంస్థ ఉపాధి కల్పిస్తుండడం అభినందనీయమని కొనియడారు. కంపెనీల స్థాపనకు ఉపాధి కల్పించే పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా ఎలాంటి అడ్డంకులు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచి వస్తుందని, చిన్న పరిశ్రమలు, కంపెనీలను ప్రోత్సహించాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. పెట్టుబడులను పెట్టేందుకు, హైదరాబాద్‌కు వచ్చేందుకు మల్టీనేషన్ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని మధుయాష్కి వివరించారు. ఆదాని లాంటి బడా వ్యాపార వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటు ఉండదని, చిన్న తరహా పరిశ్రమలు, కంపెనీలను ప్రోత్సహించాలనేది కాంగ్రెస్ పార్టీ విధానం అన్నారు. వ్యాపారాలు, కంపెనీలలో అవకతవకలను ప్రోత్సహించమని, పరిశ్రమలు, కంపెనీల స్థాపనకు హైదరాబాద్ అనువైన ప్రాంతం అన్నారు. ప్రభుత్వ భూమి చాలా అందుబాటులో ఉందని, ముచ్చర్ల కేంద్రంగా ఫ్యూచర్ సిటీ ఏర్పాటు అవుతందన్నారు. ఎన్నో కంపెనీలు పెట్టుబడలను పెట్టేందుకు వస్తున్నాయని, 5 వందల ఎకరాలలో ప్రపంచంలోనే అతి పెద్ద టవర్‌ను నిర్మించాలని కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఎయర్ పోర్ట్, ఔటర్ రింగు రోడ్డు తీసుకువచ్చిన ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ వస్తే రియల్ ఎస్టేట్ పడిపోతుందని బోగస్ ప్రచారం చేశారు, కానీ రియల్ ఎస్టేట్ మరింత వృద్ధి చెందిందన్నారు. బెంగుళూరు, చెన్నై, బాంబే, కలకత్తా ల కంటే వేగంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, 4 వందల సంవత్సరాల చరిత్ర కల్గిన హైదరాబాద్ నగరం గ్లోబల్ సిటీ, అనువైన వాతావరణం హైదరాబాద్ సొంతం అని ఇతర నగరాలతో పోల్చితే సాధారణ ధరల్లోనే స్థలాలు, ప్లాట్లు లభిస్తున్నాయని ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ వివరించారు.

# డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులకు సన్మానించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది నెలల క్రితం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులను సన్మానించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా డీఎస్సీ ఫలితాలు విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు సంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులు నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులే ఎక్కువమంది ఉన్నారు అలాగే ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గొప్పది అని వారు అన్నారు గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరి కూడా ఉద్యోగ అవకాశం కల్పించలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే 5%శీ% వెయిలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని వారు అన్నారు అలాగే నారాయణఖేడ్ గ్రంథాలయంలో అనేకమంది విద్యార్థులు చదివి ఉద్యోగం సాధించారు అనంతరం గ్రంథాలయంలో చదివి జాబ్ పొందిన విద్యార్థులు గ్రంథాలయంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయుల బృందం మరియు వివిధ మండలాలకు సంబంధించిన ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు

## పేదింటి మహిళకు కుట్టు మిషన్ అందజేత



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సహకారంతో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం,దానంపల్లి గ్రామానికి చెందిన లాస్య జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శి మంకాల నాగరాణి మాట్లాడుతూ సాటి మహిళ జీవనోపాధి కొరకు కుట్టు మిషన్ అందించడం గొప్ప విషయమని అధ్యక్షురాలు వాణిని అభినందించారు.ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ వారు ఇచ్చిన ప్రతి ఒక్క టాస్క్ తో పాటు పర్మనెంట్ ప్రాజెక్టు లో భాగంగా బీరువాలు,వాటర్ ట్యాంకులు,ఐరన్ రాక్స్,పుస్తెమట్టెలు,అన్నప్రసాద వితరణ,అమ్మవారి మండల పారాయణం,గో సేవ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు జిల్లా గవర్నర్ బానూరి నర్సింలు నుండి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు తీసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.వారి కుటుంబానికి శ్రీ వాసవి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల బాధ్యులు మంకాల నవీన్ కుమార్,అధ్యక్షురాలు మర్యాల వాణి,రూప,స్వాతి,హరినాధ శర్మ,బాల రాజేశం, విఠల్,రమేష్,వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం :మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్



మర్కుక్ మేజర్ న్యూస్: ప్రజా సమస్యలపై అసెంబ్లీలో సమావేశంలో గళం విప్పి పోరాడుతామని ప్రజలకు అండగా ఉంటామని మాజీ మంత్రి హరీశ్ రావు ,కెటిఆర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లిలోని మాజీ సీఎం నివాసంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో గూలబీ దళపతి మాజీ సిఎం కెసిఆర్ సమావేశం నిర్వహించారు. నేడు అసెంబ్లీ సమావేశాలలో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. సుమారు నాలుగు గంటల పాటు ఈ సమావేశం నిర్వహించారు.అనంతరం మాజీ మంత్రి తన్నీరు హరిశ్ రావు మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ మొదటి ఆరు గ్యారీల అమలను మొదటి శాసనసభలో చట్టబద్ధత తెస్తామని కాంగ్రెస్ అమనిచిందన్నారు.హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారన్నారు.పార్మసీటి లగచర్లలో గిరుజనుల భూములను అక్రమంగా లాక్కోని వారి అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించిన ఘనత కాంగ్రెస్ పార్టీందన్నారు.రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ , రైతు భరోసా రెండు పంటలకు ఇవ్వడంలో విఫలమ్యారని మండి పడ్డారు. రైతుల పక్షాన నిరంతరం గళం విప్పి పోరాటాలు చేస్తుందన్నారు.దళిత బంధు,బీసీ బంధు,గిరిజ బంధు వాటి పై శాసనసభ, శాసన మండలిలో పోరాటం చేస్తామన్నారు.వీటి పై ప్రభుత్వం కలసి రాకపోతే అర్జెంటు మోషన్ ఇచ్చిఐన చర్చలకు పట్టు పడుతామన్నారు.



# నూతన వాలీబాల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి
## మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. : తూప్రాన్ పట్టణంలోని 12వ వార్డులో ఆదివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడా విభాగంలో యువత మనుగడ సాధించే దిశగా అడుగులు వేయాలన్న ఉద్దేశంతో తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఏబీఎన్ కాలనీలో నూతన వాలీబాల్ ప్రారంభించారు, యువత అన్ని రంగాలలో ముందుండాలని క్రీడల్లో యువతి యువకులు కీడారణ రంగంలో రాణించాలని ఉద్దేశంతో ఈ వాలీబాల్ కోర్టును ప్రారంభించామని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పటిష్టంగా ఉ ఒడడానికి దోహద పడుతుందని వారు పేర్కొన్నారు, కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నేత నేత మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లెర్ల రవీంద్ర గుప్తా, జమాల్పూర్ నర్సోజి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, అనిల్, బొల్లు వెంకటేష్, కాంగ్రెస్ కార్యకర్తలు బజార్ ఈశ్వర్ రాజ్, తదితరులు పాల్గొన్నారు,



# పేకాట నిర్వహణకు ఆ ముగ్గురే కారణం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.: పేకాట నిర్వహిస్తున్న ముఖ్య నిందితులను త్వరలో పట్టుకుంటాము డి.ఎస్.పి ప్రసన్నకుమార్ సిఐ రాజశేఖర్ రెడ్డి. ఎస్సై మహమ్మద్ గౌస్. పేకాట ఇతర చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిపోయిన ఆ ముగ్గురి నిందితులను కూడా పట్టుకొని తగు చర్యలు తీసుకుంటాము ఆటకు వచ్చే వారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రసిద్ధ ఏడుపాయల వనదుర్గ ప్రాంతంలో చట్ట విరుద్ధ కార్యక్రమాలు చాలానే జరుగుతున్నాయి ఇష్టా తీరిగా. భవనాలు. ఎటువంటి ఐడి ప్రూఫ్ లేకుండా ఇష్టా తిరిగా రూములు అద్దెకి ఇస్తున్న వైనం. రూముల్లో ఏం జరుగుతుంది అని అడిగే వ్యక్తి కరువయ్యారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన హరి సింగ్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును ఆదివారం వారి స్వగ్రాహానికి వెల్లి బాధితుడికి చెక్కును అందజేసి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ సుధామ్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాణిక్ రెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, బీసీ సంఘం యువత తాలూకా అధ్యక్షులు దత్తు కురుమ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దశరథ్, నర్సింలు, విట్టల్, సాయిలు, నాగయ్య,మోహన్ రెడ్డి, రమేష్, అంబయ్య, గోపాల్, మహిళా నాయకురాలు భారతి తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామ కారోబర్ బాల్ రెడ్డి ని ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని ధైర్యాన్ని చెప్పిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ సుధామ్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాణిక్ రెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, బీసీ సంఘం యువత తాలూకా అధ్యక్షులు దత్తు కురుమ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దశరథ్, నర్సింలు విట్టల్ సాయిలు నాగయ్య మోహన్ రెడ్డి, రమేష్ అంబయ్య గోపాల్ మహిళా నాయకురాలు భారతి తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవలకు రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖులను గుర్తించి విశ్వగురు వరల్డ్ రికార్డు వారి ఆధ్వర్యంలో కామదేను 2024 అవార్డులను ఆదివారం ప్రధానం చేశారు. బొల్లారం మున్సిపల్ ప్రాంతానికి చెందిన కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి చేస్తున్న సేవలను గుర్తిస్తూ సంస్థ ప్రతినిధులు రాంబాబు వ్యవస్థాపక సీఈవో డాక్టర్ సారంగపాణి ప్రిన్సిపల్ బి ఆర్ కె ఆర్ అతిథులు బండి శ్రీనివాస్ రఘువీర్ చేతుల మీదుగా అవార్డును అందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆనంద్ కృష్ణారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.